www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 15, అక్టోబర్ 2024 పేజీలు: 04




## బుసలు కొట్టిన నాగు పాము

- చాకచక్యంతో పట్టుకున్న కృష్ణ సాగర్

2

# పీఎం బీమా యోజన అమలుపై నిర్లక్ష్యం తగదు

- నిరుపేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి భీమా పాలసీలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అధికారులు, బ్యాంకర్లు ప్రజలకు అవగాహన కల్పించాలి
- వనపర్తి జిల్లా దిశ చైర్ పర్సన్ డా.మల్లు రవి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

పేదల అభ్యున్నతి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో బిల్లు పెట్టీ అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష యోజన, ఆటల్ భీమా యోజన వంటి ముఖ్యమైన పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించకుండా లక్ష్యం సాధించడంలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వనపర్తి జిల్లా దిశ కమిటీ చైర్ పర్సన్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా మల్లు రవి అన్నారు. సోమవారం సమీకృత సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాని ఆయన హాజరై అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బ్యాంకర్ల ద్వారా నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వాటి లక్ష్య సాధనపై సమీక్ష నిర్వహించారు. ఒక్కో బ్యాంకుకు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన అంశాలపై లీడ్ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ మేనేజర్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం మిగతా 2లో..






## ఆర్టీసీ తీరుతో ప్రయాణికుల ఇబ్బందులు

2వ పేజీలో..

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

# ప్రభుత్వ వైద్యురాలి ప్రసవం..

### తల్లీబిడ్డ సురక్షితం.. అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా వైద్యాధికారి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

ప్రభుత్వ ఆసుపత్రుల్లో చిన్నపాటి చికిత్సలు చేయించుకోవాలంటేనే చొరవ చూపని ఈ రోజుల్లో ఓ ప్రభుత్వ వైద్యురాలు ఏకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికే వెళ్లి సుఖ ప్రసవం పొందారు. ఖిల్లా గణపురం మండలం లోని కమాలుద్దీన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహించే డాక్టర్ సౌజన్య లత గర్భంతో ఉండేది. సోమవారం ఆమెకు పురిటి నొప్పులు రావడంతో కొత్తకోటలో నివాసం ఉండే ఆమె వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి సుఖ ప్రసవం పొంది పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్‌కు తెలియడంతో ఆయన వెంటనే కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తల్లి బిడ్డలను చూసి అభినందించి శుభాకాంక్షలు మిగతా 2లో..



# ప్రధాన మంత్రి భీమా యోజన అమలుపై
# బ్యాంకర్ల నిర్లక్ష్యం తగదు

(మొదటిపేజీ తరువాయి..)

సంవత్సరానికి 430 చెల్లిస్తే 2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష రూపాయలు, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే 2 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ వస్తుందన్నారు. అటల్ భీమా యోజన పెన్షన్ స్కీం కింద నెలకు రూ. 300/- చెల్లిస్తే 60 సంవత్సరాల తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంత ముఖ్యమైన భీమా పథకాలను ప్రజలకు చెరవేయడంలో బ్యాంకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో బ్యాంకు ఒక్కరూ, ఇద్దరు రెండంకెల సంఖ్యలో భీమా చేయించారని వాటిని రెన్యువల్ వచ్చేసరికి జీరో అయ్యిందని అన్నారు. ఇంత నిర్లక్ష్యం ఏమిటని బ్యాంకర్లను ప్రశ్నించారు. ముద్ర రుణాలు, టర్మ్ లోన్, ప్రయారిటీ సెక్టార్, నాన్ ప్రయారిటీ సెక్టార్ వారీగా ఇవ్వాల్సిన రుణాలు సైతం నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. పంట రుణాలు సైతం బ్యాంకర్లు లక్ష్యం మేరకు రైతులకు రుణాలు ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వచ్చే దిశ సమావేశం నాటికి ప్రజలకు అవగాహన కల్పించి లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. రైతులకు లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సి సంక్షేమ శాఖ ద్వారా యువతకు, మహిళలకు స్వయం ఉపాధికి 80 శాతం సబ్సిడీ తో 2021-22 లో మంజూరు అయిన రుణాలు ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడం పై చైర్ పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 80 శాతం డబ్బులు ప్రభుత్వం ద్వారా మంజూరు అయి బ్యాంకుల్లో డబ్బులు మూలుగుతున్న బ్యాంకులు ఇవ్వాల్సిన 20 శాతం ఇవ్వకుండా తాత్సారం చేయడం ఏంటని ప్రశ్నించారు. వారం రోజుల్లో సబ్సిడీ రుణాలు గ్రౌన్డింగ్ చేయాలని ఆదేశించారు. కొంతమంది బ్యాంక్ మేనేజర్లు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరుపై కలక్టర్ కు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పేద ప్రజల సంక్షేమం , అభివృద్ధి కొరకు అమలు చేస్తున్న పథకాలను అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా అమలు చేస్తే ప్రజలకు ఫలాలు అందుతాయని సూచించారు.

సమాజంలో కుల మత భేదభవాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 28 సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలియజేశారు. అన్ని మతాలు కులాల విద్యార్థులు ఒకేచోట నాణ్యమైన విద్యను అభ్యసించెందుకు ఒక్కోటి 25 ఎకరాల్లో సమీకృత గురుకుల పాటశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలోని ప్రస్తుతం ఉన్న అన్ని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మేరకు మరుగుదొడ్లు , వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు ఇవ్వాలని, ఎంపీ నిధులు మంజూరు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలు, మరమ్మతులు పూర్తి చేయిస్తామని సూచించారు. అనంతరం విద్యా, వైద్యం, గ్రామీణ అభివృద్ధి శాఖ, మిషన్ భగీరథ, పౌర సరఫరాల శాఖ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ పై సమీక్ష నిర్వహించారు. అన్ని గురుకుల పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఆదర్శ సురభి, డిసిసిబి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ బోర్డు చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, దిశ కమిటీ సభ్యులు కే.వీరయ్య, గంధం ఆంజనేయులు, చిన్నమ్మ థామస్, వెంకటేష్, శంకర్ నాయక్, ధనలక్ష్మి, డి.అర్డీఏ పి.డి. ఉమాదేవి, జిల్లా అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.





# శుభకార్యాల్లో మాజీ మంత్రి బిజీబిజీ

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన పలు శుభకార్యాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బిజీ బిజీగా గడిపారు. దసరాకు తమ సొంత గ్రామాలకు వెళ్లిన శ్రేయోభిలాషులు సోమవారం నిరంజన్ రెడ్డి ఇంటికి చేరుకొని జమ్మి పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కేసిఆర్ హయాంలో నోటిఫికేషన్ వెలువడి ప్రస్తుత ప్రభుత్వంలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నిరంజన్ రెడ్డి ఘన సన్మానం చేశారు. అనంతరం పుట్టినరోజులు, నిశ్చితార్థ వేడుకలు, గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని వారి బంధుమిత్రులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్ నాయకులు కురుమూర్తి యాదవ్ లక్ష్మారెడ్డి రాళ్ల కృష్ణయ్య నందిమల్ల అశోక్ మాణిక్యం ధర్మానాయక్ గులాం ఖాదర్ ఖాన్ నీల స్వామి జోహేబ్ హుస్సేన్ నాగవరం వెంకట్ స్టార్ రహీం యుగంధర్ రెడ్డి వజ్రాల రమేష్ తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## బుసలు కొట్టిన నాగుపాము

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

పానగల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన శివమ్మ అనే మహిళ రైతు సోమవారం ట్రాక్టర్‌తో తమ పొలాన్ని దున్నిస్తుండగా అనూహ్యంగా నాగుపాము ఎదురుపడి బుసలు కొడుతుండడంతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ట్రాక్టర్ డ్రైవర్ కోట్ల రాము ట్రాక్టర్‌ను ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తుండగా పడగ విప్పి పెద్ద పెద్ద శబ్దాలతో బుసలు కొట్టడంతో తీవ్ర భయాందోళనకు గురైన ఆయన వెంటనే ట్రాక్టర్ ను వెనక్కి తీసే ప్రయత్నం చేశాడు. అయినప్పటికీ అది ట్రాక్టర్ వెంట పడుతూ మహిళా రైతుతోపాటు ట్రాక్టర్ డ్రైవర్‌ను అనుసరిస్తూ ఉండడంతో వారు వెంటనే వనపర్తిలోని సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణసాగర్‌కు సమాచారం ఇచ్చారు. కృష్ణ సాగర్ వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి చాకచక్యంగా పామును పట్టేసి అడవిలో వదిలినట్లు ఆయన తెలిపారు. పాములు బాగా ఆకలిగా ఉన్నప్పుడు మనుషులు కనపడినా లెక్క చేయవని ఆహారం కోసం వెతుకుతుంటాయన్నారు. పొలంలో దూకి దున్నేటప్పుడు మట్టిలోంచి ఎలుకలు బయటికి వస్తుంటాయని వాటిని తినేందుకు పాములు వెంట పడతాయని ఆ సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యురాలి ప్రసవం

(మొదటిపేజీ తరువాయి..)

తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన చికిత్సలు అందడంతోనే ఓ ప్రభుత్వ వైద్యురాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరి సుఖ ప్రసవం పొందిందని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో బిడ్డ అడ్డం తిరిగిందంటూ లేని పోనీ భయాలు సృష్టించి శస్త్ర చికిత్సలు చేసి పేదలను నిలువు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయించుకోవాలని కోరారు.

## ఆర్టీసీ తీరుతో ప్రయాణికుల ఇబ్బందులు

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 14:**

తొర్రూర్ నుంచి ఉప్పల్ జగద్గిరిగుట్ట, ఉప్పల్ నుండి తొర్రూర్‌కి వెళ్ళే పలు బస్సుల్లో దసరా పండుగ ప్రాముఖ్యతను పురస్కరించుకొని తిరుగు ప్రయాణమైన ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరగడంతో, తొర్రూర్ డిపో బస్సు బోర్డు కనిపించకుండా కర్టన్ వేస్తున్న ఆర్టీసీ నిర్వాహకుల తీరుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతూ బస్టాండులోనికి బస్సు రాకముందే రోడ్డుపైనే ప్రయాణికులు పరుగులు తీసి బస్సు ఎక్కుతున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా బస్సు బోర్డు కనిపించకుండా ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లు బోర్డుపై కర్టెన్ కప్పేస్తుండటంతో బస్టాండ్ వద్దకు వచ్చే బస్సులు ఎటు వెళుతుందో తెలియడం లేదని ప్రయాణికులు వా పోతున్నారు. అంతేకాకుండా ఆర్టిసి అధికారులు తమ ఇష్టానుసారంగా బస్సులు తగ్గించి బస్సు చార్జీలు పెంచడం ఏమిటని ఆర్టీసీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఉర్దూ పాఠశాల విద్యార్థులకు ఫ్రూట్స్ బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 14

పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ గిరిజన నాయకులు జాటోత్ సాయి కృష్ణ జన్మదినం సందర్భంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఉర్దూ పాఠశాలలో పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ..ఉర్దూ పాఠశాల విద్యార్థుల సమక్షంలో జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ పిల్లలకు ఫ్రూట్స్ బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు.అదేవిధంగా దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు భట్టు నాయక్,జర్నలిస్టు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల వినోద్ రెడ్డి దంతాలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శంకర్ గౌడ్ లు



సంయుక్తంగా మాట్లాడుతూ సాయి కృష్ణ రాబోయే రోజుల్లో ఇలాంటి జన్మదిన వేడుకలను మరిన్ని జరుపుకోవాలని పేర్కొంటూ ఉర్దూ పాఠశాలలో జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ప్రతినిధులు మహమ్మద్ అమీర్,యాకమల్లు,రేవూరి శ్రీనివాస్, గుమ్మడవెల్లి మధు, గూగులోతు వీరన్న, గుగులోతు వెంకట్, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేరస్తులకు శిక్షలు పడేలా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు చొరవ చూపాలి

### -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

కోర్టుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు చొరవ చూపాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఫోక్సో కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నూతనంగా నియామకమైన శ్రీనివాస చారితో పాటు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాల్ రెడ్డి లు సోమవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఎస్పీ అభినందనలు తెలిపి మర్యాదపూర్వకంగా కాసేపు ముచ్చటించారు.

## పిల్లలకు, గృహిణులకు ఎగ్స్ (కోడిగుడ్లు) వితరణ చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్

### చిదిరాల నవీన్ కుమార్ అధ్యక్షులు లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 14




వరల్డ్ ఎగ్ డే ను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షులు లయన్ చిదిరాల నవీన్ కుమార్ అధ్యక్షతన సోమవారం పట్టణ కేంద్రంలోని అమ్మాపురం రోడ్డులో గల పిల్లలకు, గృహిణులకు ఎగ్స్ ( కోడిగుడ్లు ) వితరణ చేసి ఎక్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఒక బాయిల్డ్ ఎగ్ తిన్నట్లయితే పోషక విలువలు పెరిగి పిల్లల పెరుగు దలకు మానసిక వికాసానికి ఎంతో మేలు చేకూరు స్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి లయన్ శంకర్ పాల్గొన్నారు..

# ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ అకాల మరణం

### సీనియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్

వరంగల్ ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి అక్టోబర్ 14

ఆంధ్రజ్యోతి దినపత్రికలో రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్, నాయకపు సుభాష్ అకాల మరణం చెందారు. సోమవారం ఉదయం గుండెపోటుతో హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. సుభాష్ మరణంతో వరంగల్ జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. తెలంగాణ ఉద్యమంలోనూ క్రియాశీలక పాత్ర పోషించారని పలువురు మేధావులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు గుర్తు చేసుకున్నారు. సుభాష్ ఆకస్మిక మరణం జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సుభాష్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. హన్మకొండ భీమారంలోని సుభాష్ గృహానికి వెళ్లి భౌతికకాయానికి శ్రీహరి నివాళులర్పించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి,



వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో పాటు పలువురు రాజకీయ, వ్యాపార, పాత్రికేయ రంగ ప్రముఖులు సుభాష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్నలిస్ట్ గా ప్రజా సమస్యలపై అంకిత భావంతో పని చేసే వారని, అలాంటి వ్యక్తి నేడు అకాల మరణం చెంది మన మధ్య లేడు అనే నిజాన్ని నమ్మలేకపోతున్నట్లు తెలిపారు. వృత్తి పరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఎంతో సన్నిహితంగా ఉండే వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు. సుభాష్ ఆకస్మిక మరణం జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటని గుర్తు చేసుకున్నారు

# బాధితులకు భరోసా..

### -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వివిధ సమస్యలతో వచ్చే బాధితులకు సత్వర పరిష్కారం లభించేలా జిల్లాలోని పోలీసు అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం పోలీసు ప్రజావాణికి హాజరైన బాధితుల దరఖాస్తులను పరిశీలించి వారితో నేరుగా మాట్లాడి సమస్యను తెలుసుకుని వారికి భరోసా కల్పించారు. న్యాయంగా ఉన్నవారు అన్యాయానికి గురైతే తప్పకుండా న్యాయం అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మొత్తం ఆరు ఫిర్యాదులు రాగా మూడు భూతాగాదా లకు సంబంధించినవి కాగా రెండు కుటుంబ తగాదాలు ఒకటి పరస్పర గొడవల ఫిర్యాదులు వచ్చినట్లు వారు తెలిపారు.



# మద్దికుంటలో అమ్మవారి ఊరేగింపులో పట్నం మాణిక్యం, పట్నం రవితేజ





నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ వామిని రఘుపతి ) అక్టోబర్ : 14

సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు అమ్మవారిని నిమజ్జనం చేయడం జరిగింది. నిమజ్జనృత్సవంలో భాగంగా డప్పు వాయిద్యాలతో, డీజే పాటలతో అమ్మవారిని ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. పిల్లలు పెద్దలు మహిళలు నృత్యాలతో అందరిని అలరిస్తూ గ్రామంలో ఉత్సవ ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్నం మాణిక్యం, చింత సాయినాథ్, పట్నం రవితేజ, మద్దికుంట గ్రామ మాజీ సర్పంచ్ ఆరిఫోధిన్ పాల్గొని యువకులతో పాటు నృత్యాలు చేయడం జరిగింది. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన యువకులను అభినందించారు. ఉత్సవాల నిర్వహణకై గ్రామ మాజీ సర్పంచ్ ఆరిపోద్దిన్ 1,50,000 రూపాయలను తన వంతు సహకారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేలూరి వెంకట్ రెడ్డి, కోలుకుందే గోవర్ధన్ రెడ్డి, తేర్పోలు విష్ణువర్ధన్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తుల్జా రెడ్డి, గ్రామ యువకులు, పెద్దలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఎంకేపల్లిలో బతుకమ్మ సంబరాలు



ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) అక్టోబర్ :14

సదాశివపేట మండలంలోని ఎంకేపల్లి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సోమవారం నాడు బతుకమ్మ పాటలు ఆడబిడ్డల ఆటలతో ఎటు చూసిన సందడిగా కనుల విందుగా ఏర్పడింది. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఉదయం నుంచే ప్రతి ఇంట్లో మహిళలు యువ తులు బతుకమ్మను తయారు చేశారు. తీరొక పూలతో బతుకమ్మలను పేర్చారు, అనంతరం పసుపు కుంకుమలతో తయారుచేసిన గౌరమ్మను పూజించారు. మహి ళలు వారి వారి ఇంటి ముందు బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో ఆడారు. అనంతరం గ్రామం తరపున మహిళలు,



స్త్రీలు బతుకమ్మలన్నింటిని ఒక దగ్గర పేర్చి ఎంకేపల్లి గ్రామం తరపున భారీగా యువతులు, మహిళలు కోలాటాలతో బతుకమ్మ డీజే పాటల డాన్సులతో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను ఎంకేపల్లి గ్రామం తరపున నిర్వహించుకోవడం జరిగింది. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. బతుకమ్మను ఎంకేపల్లి చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది.

# శ్రీ మాత్రేయ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి ఊరేగింపు ఉత్సవాలు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( సదాశివపేట టౌన్ )

అక్టోబర్ : 14

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో దసరా నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఆదివారం నాడు సదాశివపేట పట్టణంలో నెలకొల్పిన అమ్మవార్లను నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని చెన్న బసవేశ్వర మందిరం వద్ద శ్రీమాత్రే యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అమ్మవారిని నెలకొల్పి తొమ్మిది రోజులపాటు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటూ, ప్రతినిత్యం ఉదయం సాయంత్రం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు



సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి అమ్మవారిని జల ప్రవేశం కార్యక్రమం పెద్ద ఎత్తున శోభయాత్రను, విద్యుత్ అలంకరణ, వివిధ కళాకారుల సాంస్కృతి



కార్యక్రమాలు నిర్వహిస్తూ, శాంతియుత వాతావరణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ మాత్రే యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు భారీ ఎత్తున పాల్గొని అమ్మవారి ఊరేగింపును నిమజ్జన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.



# బోర్ వెల్ లారీ కిందపడి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 14

పట్టణ కేంద్రంలోని హైస్కూల్ వద్ద సోమవారం ఉదయం 8 గంటల సమయంలో ఓ వ్యక్తి బోర్ వెల్ లారీ కిందపడి మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా మృతుడు అతని ఫ్రెండ్ తో కలిసి హైదరాబాదు నుండి మహబూబాబాద్ కు బైక్ పై వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో ఉన్న తొర్రూరు పట్టణ కేంద్రంలోని హైస్కూల్ వద్దకు రాగానే వారి యొక్క బైక్ ముందు వెళ్తున్న బోర్ వెల్ వాహనం ఒక్కసారిగా పక్కకు తిప్పగా బైక్ తగలడంతో బైక్ నడుపుతున్న వ్యక్తి కింద పడగ బోర వెల్ వాహనం టైరు అతని మీద నుండి వెళ్లడంతో కడుపు పగిలి పేగులు బయటకు వచ్చి తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు, అతని వెంట ఉన్న వ్యక్తికి స్వల్ప గాయాలైనట్లు మృతుడు జీడిమెట్ల ప్రాంతానికి చెందిన కోన వరుణ్ వయసు 22 సంవత్సరాలు తండ్రి పేరు సూర్యనారాయణ వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్ అతని ఫ్రెండు సాయి సూర్య వర్ధన్ గా గుర్తించినట్లు ఎస్సై జి ఉపేందర్ తెలిపారు. మృతుని బాబాయ్ కోన రాఘవేంద్ర ఫిర్యాదు మేరకు బోర్ వెల్ లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు భేష్

## -సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజుకు ఘన సన్మానం

## -మీర్ పేట్ 16వ, వార్డ్ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్

మీర్ పేట్ ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



శాంతి భద్రతల పరిరక్షణలో మీర్ పేట్ పోలీసుల సేవలు అభినందనీయమని 16వ వార్డు డివిజన్ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. గత నెల రోజులుగా మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాలు, దుర్గామాత నిమజ్జనం వంటి ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకున్నారని అందుకు పోలీసులు కూడా ఎంతో సహకరించారని కొనియాడారు. ఈ సందర్భంగా మీర్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు ను సోమవారం కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ తో పాటు దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్ లు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.